మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# జర్నలిజంలో రామోజీరావు కృషి ఎనలేనిది

- ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా..
- రామోజీరావు మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపి డికె అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 08 ప్రభాతవార్త : ఈనాడు సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త చెరుకూరి రామోజీరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రామోజీరావు, అసామాన్య విజయాలు సాధించారని, తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని పేర్కొన్నారు. మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు అని ఈనాడు పత్రిక, రామోజీ ఫిల్మ్‌సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటిన ఘనుడని కొనియాడారు. ప్రత్యేకంగా తెలుగుభాష అభివృద్ధికి జర్నలిజం ద్వారా ఆయన కృషి చేశారని తన సేవలతో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పారని గుర్తు చేశారు. పత్రిక, టివి, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# ఆల్ ది బెస్ట్..

- మహబూబ్‌నగర్ లో 36 పరీక్షా కేంద్రాలు..15,199 మంది అభ్యర్థులు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 18 కేంద్రాలు.. 5221 మంది అభ్యర్థులు
- నేడు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

**మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూన్ 8, ప్రభాతవార్త:** గ్రూప్ -1 పరీక్షకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాటు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఇప్పటికే సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లకు, రూట్ ఆఫీసర్లకు గ్రూప్1 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు అందించారు. టిజిపిఎస్‌సి ద్వారా ఆదివారం నిర్వహించబడుతున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, తాగునీరు సౌకర్యం, లైట్‌లు, ప్యాన్‌లు, వర్కింగ్ కండిషన్‌లో ఉన్నాయా పరిశీలించాలని అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు.




## పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తున్నామని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు, మరియు బాధ్యతలు గురించి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు 18 కేంద్రాలను ఏర్పాటు చేశారని, 5221 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, పరీక్ష కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని, 10 గంటలకు పరీక్ష కేంద్రం యొక్క గేట్లు మూసివేస్తామని, ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష రాయబోయే అభ్యర్థులు పాదరక్షలు మాత్రమే ధరించాలని, బూట్లతో పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని తెలిపారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాల వద్ద 95మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ బస్టాండ్ సమీపంలో 3 బృందాలతో 6 మంది పోలీస్ సిబ్బంది ఉంటారని, పరీక్ష కేంద్రాల అడ్రస్ తెలియని వారు వారిని సంప్రదిస్తే ఏమైన అనివార్య కారణాలచేత ఆలస్యమైతే పోలీస్ సిబ్బంది పోలీస్ వాహనాల్లో విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్దకు చేరుస్తారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# సాగుకు సన్నద్ధం



- నెలాఖరుకు నైరుతి రుతుపవనాల రాక
- సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతలు
- వానాకాలం యాక్షన్ ప్లాన్ సిద్ధం..
- మహబూబ్‌నగర్ జిల్లాలో 3.21లక్షల ఎకరాల్లో సాగు అంచనా
- నాగర్‌కర్నూల్, జోగులాంబ జిల్లాలో పత్తి అత్యధికంగా సాగు..

(మహబూబ్‌నగర్ జిల్లాలో సాగు చేసే పంటలు, కావాల్సిన ఎరువుల అంచనా వివరాలు)

| పంట | సాగుఅంచనా (ఎకరాల్లో) | విత్తనాలు (క్వింటాళ్లలో) |
|---|---|---|
| వరి | 170445 | 42611 |
| పత్తి | 85739 | 853 |
| కందులు | 18229 | 546 |
| మొక్కజొన్న | 33894 | 2711 |
| జొన్నలు | 11312 | 452 |
| రాగులు | 1079 | 21.58 |
| ఆముదం | 921 | 18.42 |

### అందుబాటులో ఎరువులు, విత్తనాలు



రైతులకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతాం. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి. తప్పనిసరి బిల్లులు పొందాలి. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల సలహాలు పాటించాలి.

– బి.వెంకటేశ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మహబూబ్‌నగర్

**ఉమ్మడి పాలమూరుకు వ్యవసాయమే జీవనాధారం. అత్యధిక జనాభా వ్యవసాయం అనుబంధ రంగాలపైనే ఆధార పడి జీవిస్తున్నారు. ఏటా రెండు పంటలు సాగు చేస్తారు. ముఖ్యంగా వర్షాధారం, చెరువులు,కుంటలు, బోరుబావులపై ఆధారపడుతున్నారు. అయితే వానాకాలం మాత్రం వర్షాధార పంటలే అధికం. ఈక్రమంలో వానాకాలం సాగుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు. ఈక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు, విత్తనాల ప్రణాళిక ఖరారు చేశారు.**

**- మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 8, ప్రభాతవార్త**

### విత్తనాలు, ఎరువులు..

ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే సాగు ప్రణాళికకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు అవసరం మేరకు అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే కావాల్సిన మేరకు ప్రస్తుతం అందుబాటులో లేనట్లు తెలుస్తున్నది. ప్రధానంగా రైతులు వరి, జొన్న, మొక్కజొన్న, కందులు, పత్తి పండిస్తుంటారు. సోయా చిక్కుడు, ఎర్ర మిరపకాయ, మినుములు, నువ్వులు, సజ్జలు, సన్‌ఫ్లవర్ సాగుపై రైతులు మొగ్గు చూపడం లేదని అధికారులు చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వానాకాలం- 2024లో 3లక్షల 21వేల523 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకుగానూ 47వేల 260 ఎకరాల విత్తనాలు అవసరం ఉంటాయని అంచనా వేశారు. అయితే అంచనా మేరకు విత్తనాలు అందుబాటులో లేవు. ఇందులో వరి అత్యధికంగా లక్షా70వేల445 ఎకరాల్లో సాగు చేస్తుండగా, రెండో స్థానంలో పత్తి 85వేల379ఎకరాల్లో పండిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. 18వేల229 ఎకరాల్లో కందులు, 33వేల894ఎకరాల్లో కందులు పండిచనున్నట్లు లెక్కల ద్వారా తెలుస్తుంది.

- జోగులాంబ గద్వాల జిల్లాలో 4లక్షల25వేల949 ఎకరాల్లో వివిధ పంటలు సాగు అంచనా వేసినట్లు డీఏవో తెలిపారు. ఇందులో సుమారు 94వేల386ఎకరాల్లో వరి, లక్షా70వేల114ఎకరాల్లో పత్తి, 75వేల843 ఎకరాల్లో మర్చి , 15వేల266ఎకరాల్లో మొక్కజొన్న, 26వేల249ఎకరాల్లో కందులు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.
- నాగర్‌కర్నూల్ జిల్లాలో 4లక్షల73760 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో అత్యధికంగా 2లక్షల73వేల720ఎకరాల్లో పత్తి, లక్షా42వేల82ఎకరాల్లో వరి, 45వేల237ఎకరాల్లో మొక్కజొన్న, 3వేల755ఎకరాల్లో కందులు సాగు చేయనున్నట్లు అధికారుల అంచనా లెక్కల ద్వారా తెలుస్తున్నది.



| ఎరువులు | కావాల్సినవి | అందుబాటులో |
|---|---|---|
| (మెట్రిక్ టన్నుల్లో) | | |
| యూరియా | 22,000 | 20,111 |
| డీఏపీ | 16700 | 5101 |
| కాంప్లెక్స్ | 29000 | 25241 |
| ఎంఓపీ | 1200 | 346 |
| ఎస్ఎస్‌పీ | 1260 | 254 |

### చల్లని కబురు..

రైతులకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది రుతుపవనాలు ముందుగానే వస్తున్నట్లు వెల్లడించింది. ఈనెలాఖరుకు వరకు రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నాయని తెలిపింది. గత రెండు వారాలుగా వర్షాలు కురుస్తుండడంతో ఇప్పటికే కొంత మంది రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. కొద్ది నెలలుగా భూగర్భ జలాలు అడుగంటడం, చెరువుల్లోనూ పూర్తి నీరు లేక ఎండిపోవడంతో వర్షాధారంపై రైతులు ఆధారపడుతున్నారు. ఈక్రమంలో నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయానికే రానుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాలనుబట్టి రైతులు దక్కులు సిద్ధ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఉత్సాహంగా బడిబాట..

- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
- ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ
- ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన



కొరటికల్ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయ బృందం

**ఉప్పునుంతల, జూన్ 8 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని తమ పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలంటూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఉదయం నుంచి ఇంటింటికి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకు తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నారు. ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తమ పాఠశాల కరపత్రాలను, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ గ్రామాల్లో ఉత్సాహంగా తిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ దళిత అంశాలపై గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల తల్లిదండ్రులకు రూపాయి ఖర్చు ఉండదని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య అందుతుందని వారు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల, కంసానిపల్లి, వెల్టూరు,పెనిమిళ్ల గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులు బోధించుటకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయని వారు చెప్పారు. ఉప్పునుంతల, కొరటికల్, తిప్పాపూర్, అయ్యవారిపల్లి, గువ్వలోనిపల్లి, ఉప్పరిపల్లి, లక్ష్మాపూర్, సదగోడు, మొల్గర తదితర గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇంటిని తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లను నమోదు చేసుకుంటున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల బాలుర, బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇటీవల తమ పాఠశాలల నుంచి గురుకులాలకు ఎంపికైన విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మీ కృషి ఉండాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ప్రస్తుతం మండలంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం తప్ప విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడం విడ్డూరంగా ఉందని చెప్పవచ్చు.



అలంపూర్ నుంచి బైరాన్ పల్లి వెళ్లే దారి వాగుపై ప్రవహిస్తున్న నీరు

## పొంగిన వాగులు, వంకలు

### వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

**అలంపూర్, జూన్ 8 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్, ఉండవెల్లి, మండలాల్లో ఆయా గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. వర్షానికి వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అలంపూర్ నుంచి బైరాన్‌పల్లి వెళ్లేదారిలో ఉన్నపెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వాగు బ్రిడ్జి కింద చెత్త పేరుకుపోవడంతో నీళ్లు వెళ్లే దారి లేక బ్రిడ్జిపైకి చేరడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

## సీసీకుంటలో 4373 మందికి జీరో బిల్లు అమలు

**చిన్నచింతకుంట, జూన్ 08 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు జీరో బిల్లు అమల్లోకి వచ్చింది. గత మార్చిలోనే గృహజ్యోతి పథకం అమల్లోకి రావాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ పథకం నిలిచిపోయింది. దీంతో లబ్ధిదారులు మూడు నెలల పాటు విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ఈనెల 4వ తేదీతో ముగియడంతో సంబంధిత విద్యుత్ అధికారులు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లుజారీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్‌శాఖ అధికారులు జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మండలంలో 5747 మంది వినియోగదారులు దరఖాస్తు చేసుకోగా దీనిలో 4373 మంది లబ్దిదారులు అర్హత సాధించారని మండల విద్యుత్ అధికారి సురేష్ తెలిపారు. అర్హత ఉండి దరఖాస్తు చేసుకోలేని వారు మరల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని విద్యుత్‌శాఖ అధికారులు తెలుపుతున్నారు. మండల కేంద్రంలో విద్యుత్ సిబ్బంది జీరో బిల్లు అందజేయడంతో లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



జీరో బిల్లు అందజేస్తున్న బిల్ రీడర్



# మృగశిర కార్తె ప్రారంభం

### రైతుల్లో ఆనందం

**ఆత్మకూర్, జూన్ 8 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా శనివారం రోజు మృగశిర కార్తె ప్రారంభం కావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. మృగశిర కార్తెలో రైతులు పెద్ద ఎత్తున భూములు చదురు చేసుకుని విత్తనాలు చల్లుకుంటారు. మనకున్న అశ్విని కార్తె నుండి రేవతి కార్తె వరకు మొదలుకుని మొత్తం 27 నక్షత్రాలకు గాను సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రారంభం కావడంతో మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. సాధారణంగా మృగశిర కార్తె ప్రారంభం కాగానే నైరుతి రుతుపవనాలు రాకపోయినా వాతావరణం చల్లబడి వ్యవసాయ పనులకు అనుకూలంగా మారుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం మే నెల చివరి వారం నుండి వర్షాలు పుష్కలంగా కొరవడంతో మృగశిర కార్తెలో పెద్ద ఎత్తున విత్తనాలు వెతుక్కునేందుకు రైతులు ముందుకు రావడం సంతోషకరమైన విషయమని పలువురు రైతులు అంటున్నారు. మృగశిర కార్తె సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉబ్బసం వ్యాధులకు చేప మందు ప్రసాదం కానున్న విషయాన్ని మనము గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. మనకున్నటువంటి 27 నక్షత్రాలలో ఒక్కో నక్షత్రాలలో వాతావరణ మార్పులు సమయానుకులంగా మారుతున్నడంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఏది ఏమైనప్పటికీ మృగశిర కార్తె ప్రారంభమైన నేపథ్యంలో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వ్యవసాయ పొలాల్లో విత్తనాలు విత్తుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషం.

## శనైశ్చరస్వామికి తిల తైల అభిషేక పూజలు



**బిజినేపల్లి, జూన్ 08 ప్రభాతవార్త :** నంది వడ్డెమాన్ గ్రామంలో శ్రీ సార్థాష్ట జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి జేష్టమాసం శనివారం ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వ మఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరంలో నవ నాయకులలో శనేశ్వరస్వామి వారు మంత్రిగా వ్యవహరిస్తున్నాడని, ఈ మాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం లభిస్తుంది అన్నారు. భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్థాష్ట మశని, అష్టమశని, ఏలినాటి శనిగ్రహ దోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు,జమ్మి ఆకులతో పూజలు నిర్వహించాలన్నారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులుగవ్వమఠంశాంతికుమార్,ఉమామహేశ్వర్, జయంత్,సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలకు స్కూల్ డ్రెస్సుల పంపిణీ



**బిజినేపల్లి, జూన్ 08 ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన స్కూల్ డ్రెస్సులను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కుట్టి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు డిపిఎం అరుణాదేవి తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరాక్రాంతి సమాఖ్య భవనంలో మహిళ శక్తి కుట్టు కేంద్రం సభ్యులు శుక్రవారం కుట్టడం పూర్తయిన స్కూల్ డ్రెసులను అందజేసినట్లు తెలిపారు. ముందుగా వెల్గొండ, మంగనూరు, గౌరారం, శ్రీవాణి విద్యాలయం, వట్టెం, రూపుల తండా, వైఎస్ కాలనీ, గౌరారం ఉర్దూ మీడియం పాఠశాలల్లోని 524 మంది విద్యార్థులకు అవసరమైన దుస్తులను అందజేసినట్లు ఆమె తెలిపారు.309 బాలకల, 215 బాలురకు సరిపడా స్కూల్ డ్రెస్సులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆమె వెంట ఏపీఎం రజిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## బీచుపల్లి పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి

### ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



**ఇటిక్యాల, జూన్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంనేయస్వామి ఆలయ జాతర బ్రహ్మోత్సవాలు గత నెల 21 నుండి ప్రారంభమై నెలరోజుల పాటు జరిగాయి. జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా జిల్లా పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలనుంచి పుణ్యక్షేత్రానికి వచ్చి దాసంగాలు సమర్పించుకుంటారు. అంతేకాక శనివారం కావడంతో బీచుపల్లి పుణ్యక్షేత్రానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి ఆంజనేయస్వామి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరారు. దీంతో బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా నెలకొంది.

## ఎన్‌హెచ్ 67పై ఇరుక్కుపోయిన లారీ



బురదలో ఇరుక్కుపోయిన లారీ

**మక్తల్, జూన్ 08 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామం వద్ద 167వ జాతీయ రహదారిపై లారీ ఇరుక్కుపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిన సంఘటన శనివారం తెల్లవారు జామున జరిగింది. హైదరాబాద్ నుంచి రాయచూర్‌కు ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీని రోడ్డు పక్కకు నిలిపి నిద్రించాలని డ్రైవర్ ప్రయత్నించడంతో లరీ ఒక్కసారిగా రోడ్డు పక్కన గల బురదలో ఇరుక్కుపోయింది. దీంతో ఉదయం 8 గం.ల వరకు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానికులు క్రేన్ సహాయంతో లారీని పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం




**అడ్డాకుల, జూన్ 08 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన జంగం గోపన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర నాయకులు మున్నూరు రమేష్ వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ధైర్యం కల్పిస్తూ వారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. వీరితో పాటు గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**మల్దకల్ జూన్ 8 ప్రభాతవార్త:** శనివారం సద్దాలోని పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు శనివారం , అమావాస్య రోజు దేవాలయ సన్నిధానంలో వివిధ ప్రాంతాలనుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకోని స్వామి వారి కృపకు పాత్రులు అవుతారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన ఛైర్మన్, మల్లక్క గారి రామకృష్ణ ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్ని దానాలలో కన్నాఅన్నదానం గొప్పది అని భావించి భక్తుల సహకారంతో ప్రతి శనివారం, అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేస్తూ భక్తులకు అన్నదాన కార్యక్రమా దాతలు: చిన్న మదిలేటి తండ్రి నాగప్ప పై పాడుగ్రామనివాసి, అర్చకులు పాండురంగ స్వామి, ఆలయ సిబ్బంది స్వామి సన్నిదిలో తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ డికే అరుణమ్మను సన్మానించిన కొండ ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర, జూన్ 08 ప్రభాతవార్త:** డిల్లిలో శనివారం మహబూబ్‌నగర్ యంపీ డికే అరుణమ్మను దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు తల్లోజి ఆచారి, కొండయ్య, రాష్ట్ర ఓబిసి మోర్చా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటు

- సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు
- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన చైర్మన్ సరిత, కేశవ్



రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ సరిత

**గద్వాల ప్రతినిధి జూన్ 8 ప్రభాతవార్త:** సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు అకాల మరణం చెందిన ఆయన చిత్రపటాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ లతో కలిసి పూజమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సినిమారంగంలో, మీడియా రంగంలో అనూహ్యామైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీ రావు మరణం మీడియా రంగానికి, అటు సినీ రంగానికి తీరని లోటని జెడ్పి చైర్ పర్సన్ సరిత పేర్కొన్నారు. 1974 లో ఈనాడు పేపర్‌ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు. తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు, వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేసిన ఘనత రామోజీరావు కు దక్కుతుందని, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇసాక్, కౌన్సిలర్ సరహరి గౌడ్, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, నాగ శంకర్, సీనియర్ సిటీజన్ ఫోరం కన్వీనర్ మోహన్ రావు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, జగదీష్,జమ్మిచేడు ఆనంద్, గోపాల్‌వర్మ,నంబర్ నర్సింహులు, ఆనంద గౌడ్, ఆ వెంకటన్న, అచ్చన్న గౌడ్, ఉప్పేరు సుభాస్, చిరు, రాఘవేంద్ర, వడ్డే నర్సింహులు, అనంతరం రాముడు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, జూన్ 08 ప్రభాతవార్త:** తెలుగుతోపాటు దేశంలోని మరెన్నో భాషల్లో మీడియా రంగం ద్వారా ప్రజలకు సేవలు అందించిన ఈనాడు గ్రూప్స్ అధినేత రామోజీరావు మృతి దేశంలోని మీడియా రంగానికి తీరని లోటని మండల జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రింట్‌తో పాటు ఎలక్ట్రానిక్ మీడియా విభాగంలో కూడా జాతీయ స్థాయిలో రామోజీరావు (ఈనాడు) అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు. ఈనాడు జర్నలిజం స్కూల్‌తో పాటు ఇతర రంగాల ద్వారా వేలాది మందిని జర్నలిస్టులుగా తీర్చిదిద్దిన ఘనత రామోజీరావుదే అని ప్రశంసించారు. ఎంతటి విపత్తునైనా ఎదుర్కొని నిక్కచ్చి గల వార్తలతో నిలబడ్డ అసాధ్యుడు రామోజీరావు అన్నారు. అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని అక్షర సమరంతోనే విజయం సాధించిన మహనీయుడు అనివారి సేవలనుగుర్తు చేసుకున్నారు.ఎప్పటికప్పుడు మీడియా రంగంలోనూతనఒరవడిని సృష్టిస్తూ తరతరాలకు చిరస్మరణీయ జర్నలిజంకు సంబంధించిన ఆ మహాను భావుడికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళి అర్పించారు.వారి పవిత్రఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి బిజినేపల్లి ప్రెస్‌క్లబ్ కమిటి సంతాపం తెలిపింది.



**అలంపూర్ జూన్8 ప్రభాతవార్త:** అలుపెరగని పోరాట యోధుడు ఆదర్శమూర్తి దార్శనికుడు స్ఫూర్తి ప్రదాత ఈనాడు గ్రూపు సంస్థ లలో ఎందరికో ఉపాధి కల్పించిన ఆదర్శమూర్తి ఈనాడు పాఠకుల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న మహనీయుడు కీర్తిశేషులు చెరుకూరి రామోజీరావు అని ఏపీసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ కొనియాడారు. శనివారం వడ్డేపల్లి మున్సిపాలిటీ శాంతినగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి టౌన్ అధ్యక్షులు చిన్ని బాబు, వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామాపురం జగన్ గౌడ్, కౌన్సిలర్ ఆంజనేయులు, కోఆప్షన్ నెంబర్ మైనుద్దీన్, పచ్చర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా ఎంప్లాయిస్‌కి వేతనాలు పెంచాలి



మేనేజర్‌కి వినతి పత్రాన్ని అందజేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది

**అలంపూర్ జూన్ 8 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిదిలోని పుల్లూరు గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలో పని చేసే సిబ్బంది అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు తమకు వేతనాలు యూనియన్ సభ్యులు శనివారం టోల్ ప్లాజా ప్రాజెక్ట్ ఉద్యోగుల యూనియన్ సభ్యులు శనివారం టోల్ ప్లాజా ప్రాజెక్ట్ మేనేజర్ బాల గణేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా సుమారు 77 మంది వివిధ స్థాయిలో పని చేస్తున్నామని చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణతో జరుపుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకి ఇచ్చే వేతనాలపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు అయితే ఈ నెల 15 లోపు వేతనాలు పెంచాలని కోరినట్లు తెలిపారు. లేనిపక్షంలో 16వ తేదీ నుండి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీటర్, వెంకట్ రాముడు, లాజర్, వెంకటేష్,శేషన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

# బడి ఈడు గల పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు



జింకలపల్లి స్టేజీలో హోటల్లో యజమానితో పిల్లలపై ఆరా తీస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్, చైల్డ్ వెల్ఫేర్, లేబర్‌శాఖ అధికారులు

**ఇటిక్యాల, జూన్ 08 ప్రభాతవార్త:** 14 సంవత్సరాల వయస్సు కలిగి బడి ఈడు గల పిల్లలను యజమానులు పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా టాస్క్‌ఫోర్స్ ఎస్సై కేశవరావు సూచించారు. పాన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా టాస్క్‌ఫోర్స్, చైల్డ్ వెల్ఫేర్ సంక్షేమశాఖ, కార్మిక శాఖ శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా, జింకలపల్లి స్టేజీలోని పలు హోటళ్లలో వారు తనిఖీ చేసి 14 సంవత్సరాల వయసు గల పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని యజమానులను ఆదేశించి బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించారు. 14 సంవత్సరాల వయసు గల పిల్లలను పనిలో పెట్టకుండా ప్రభుత్వ పాఠశాలలకు చదువుకునేందుకు పంపాలని వారు తల్లి దండ్రులకు సూచించారు. కార్యక్రమంలో కార్మికశాక కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మోహిన్‌పాషా, చైల్డ్ వెల్ఫేర్ శాఖ సిబ్బంది సరాగిణి, శివ, కానిస్టేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 ఇవ్వాలి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సదస్సు కరపత్రం విడుదల

**అమరచింత జూన్ 8 ప్రభాతవార్త:** ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు 600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, అజయ్ డిమాండు చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈనెల 10న జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కోటి 24 లక్షల మంది ఉపాధి హామీ పనులు చేస్తున్న జాబు కార్డులు మాత్రం 54 లక్షలు ఉన్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను ఆయా గ్రామాలలో 20 పనులు మాత్రమే చేయాలని నిబంధన ను కేంద్ర ప్రభుత్వం సవరించి ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పనులు కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఉపాధి హామి ప్రదేశంలో కూలీలకు టెంటు, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఉపాధి హామీ కూలిలకు పనిముట్లు ఇవ్వాలని జీవోలు ఉన్న అధికారులు అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల పిల్లలను సంరక్షించుటకు ఆయను నియమించాలని అలాగే కొలతలకు సంబంధం లేకుండా రోజుకు కనీస కూలి ఇవ్వాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పెట్టాల అమల పై ఈనెల 10 న హైదారాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, వెంకట్, కేరళ ఎంపీ, శివ దాసన్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ సదస్సుకు ఉపాధి హామీ కూలీలు భారీగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, రాఉ, తిరుమల శ్రీనివాసులు, సతీష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల జారీలో జాప్యం

### -ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమ్మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న రాంమ్మోహన్

**భూత్పూర్,జూన్ 8,ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డుల జారీలో తీవ్ర జాప్యం వహిస్తోందని ఏఐటీయుసీ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమ్మోహన్ అన్నారు.శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి రాంమ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం ఇసుక పంపిణీలో జాప్యం వహిస్తుండడంతో భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం జరిగి కార్మికుడికి అనుకోని సంఘటన ఎదురైతే ప్రభుత్వం నుంచి అందనున్న ఆర్థిక సహాయం తక్షణం అందడంలేదని,ప్రమాదం జరిగి ధరఖాస్తు చేసుకున్న పక్షం రోజుల్లో పరిహారం అందాల్సి ఉండగా,లేబర్ కార్యాలయం నుంచి జరిగే జాప్యం వల్ల సమయానికి కార్మిక బాధిత కుటుంబాలు నష్టపరిహారం అందుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక సంఘం మండల అధ్యక్షుడు యేశమోని శ్రీనివాసులుఅధ్యక్షతన జరిగినఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి యేశమోని తిరుపతయ్య,ఉపాధ్యక్షుడు సోమ్లానాయక్,కోశాధికారి బాల్‌రాజ్,జిల్లా కోశాధికారి అంజనేయులు,ఏఐటీయుసీ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్,ఉపాధ్యక్షుడు పెద్ద నర్సింహ్మా,మండల సహాయ కార్యదర్శి చిన్న నర్సింహ్మాతో పాటు భవన నిర్మాణ కార్మికులు చెన్నయ్య,సూరి,అంజి,వెంకటయ్య,పులి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటా : బిజెపి రాష్ట్ర నేత



ఇల్లు కూలిపోయిన బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి

**ఆత్మకూర్ జూన్ 8 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలకు అన్ని వేళలా తాను అందుబాటులో ఉండి అండగా నిలబడతానని బిజెపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఐదవ వార్డులో గల పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలిగా బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపును ఆస్వాదిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలోని పదో వార్డులో మంచినీటి సమస్య ఎదుర్కొంటున్న విషయాన్ని తన దృష్టికి రావడంతో కాలనీలో పర్యటించి బోరు ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన హామిఇచ్చారు. గత వారం కురిసిన భారీ వర్షాల కారణంగా ఆత్మకూరు పట్టణంలోని బిజెపి కార్యకర్త ఇల్లు కూలిపోయి నిరాశ్రయురాలుగా నిలబడడంతో కార్యకర్తల సూచన మేరకు కుటుంబాన్ని సందర్శించి లక్ష్మీకాంత్ రెడ్డి బాధితురాలు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని ఏ గ్రామంలో సమస్య తలెత్తిన తన దృష్టికి ఇచ్చిన పక్షంలో తక్షణమే పరిష్కరించేందుకు బిజెపి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ సహాయ సహకారాలతో చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంబడి బిజెపి నాయకులు అనిల్ కుమార్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి ఎల్లన్న ఎద్దుల రాజు, తమిల్ విజయ్, బాలకృష్ణ, ఆనంద్, తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాచార సేకరణకు అందరి సహకారం అవసరం

**వనపర్తి ప్రతినిధి జూన్ 8 ప్రభాతవార్త :** జాతాయ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జాతీయ అసంక్రమిక వ్యాదులు నివారణ కార్యక్రమం క్రింద నిర్వహిస్తున్న స్క్రీనింగ్ భాగంగా వనపర్తి జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన 280134 మందికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రల యందు సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య సమాచారానికి సంబంధించిన హైపర్ టెన్షన్, దయాబెటిస్, ఓరల్ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ సర్వైకల్ కార్యన్సర్ స్క్రీనింగ్ చేసి జబ్బు ఉన్నవారికి నెలకు సరిపడిన మందులను అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రి యందు నిర్వహిస్తున్న ఎన్సిడి క్లినిక్ యందు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న మూడో విడత కార్యక్రమం నందు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి 30 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ కార్డులు, ఆరోగ్య సమాచారం సేకరించడం జరుగుతుంది. కాబట్టి ప్రజలందరూ మా ఆశా కార్యకర్తలు మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు సమకరించి వారు అడిగిన ఆరోగ్య సమాచారానికి సంబంధించిన వివరాలను అందించి ఆధార్ కార్డులు ఇవ్వగలరు తర్వాత మీకు అందుబాటులో ఉన్న ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి ద్వారా హైపర్ టెన్సన్, దయాబెటిస్, ఓరల్ క్యాన్సర్, స్క్రీనింగ్ చేయించుకుని ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్(అభాకార్డ్) జనరేట్ చేయించుకుని ఎన్సిడి పోర్టల్‌లో లింక్ చేయించుకొగలరు. నిర్ధారణ అయిన హైపర్ టెన్షన్ దయాబెటిస్ కేసులకు సంబంధిత ఆరోగ్య కేంద్రాల యందు ఉచితంగా నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరుగుతుంది అనుమానిత బెస్ట్ క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్ ఉన్న వారిని జిల్లా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహిస్తున్న డే కేర్ క్యాన్సర్ సెంటర్‌కు రిఫర్ చేయడం జరుగుతుంది అక్కడ పరీక్షించి నిర్ధారణ అయిన కేసులకు హైదరాబాద్ నందున్న ఎం ఎన్ జే క్యాన్సర్ ఇన్సిట్యూట్ నందు ఉచితంగా చికిత్స అందివ్వడం జరుగుతుంది ప్రజలందరూ వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమం నందు ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ చేసుకునే విధంగా సమకరించగలరు

## ప్రధాని ప్రమాణస్వీకారత్సోవానికి వెళ్ళిన కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,జూన్ 08 ప్రభాతవార్త:** డిల్లీలో ఆదివారం జరిగే ప్రదాని నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరుకావడానికి మహబూబ్‌నగర్ యంపీ డికే అరుణమ్మతో కలసి దేవరకద్ర నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి కూడ వెళ్ళారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా పార్టీ నాయకులు తల్లోజి ఆచారి,కొండయ్య,రాష్ట్ర ఓబిసి మోర్చా శ్రీనివాసులు తదితరులు బయలుదేరి వెళ్ళారు.

## మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

**దేవరకద్ర,జూన్ 08 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో మృతి చెందిన గ్రామ నాయకుడు కుమార్ కుటుంబసభ్యులను శనివారం పలువురు నాయకులు పరామర్శించారు.గ్రామానికి చె ందిన నాయకులు కుమార్ అనారో గ్యం కారణంగా శుక్రవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న కాంగ్రేస్ పార్టీ మండలం అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి ఎమ్మెల్యే ఆదేశానుసారం గ్రామానికి వెళ్ళి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామపురంలో బడిబాట



**కొత్తకోట జూన్ 8 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం పామపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేస్తూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్లమాద్యములో బోధించబడును విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులు మధ్యాహ్నం బోజనం చక్కటి విద్యాబోదన ఉంటుందని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు లక్ష్మణ్ తెలిపారు. ప్రవైట్ పాఠశాలలో అధిక ఫీజులు వాసులు చేస్తున్నారని విద్య మాత్రం అంతంతే అని చెప్పారు. ఇలాంటి రూపాయి ఖర్చు లేకుండా మంచి విద్య బోధన కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే దొరుకుతుందని అన్నారు. అన్ని విధాలా విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా విద్య బోదన ఉంటుందని అన్నారు. వేలకు వేలు ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాన్ని ధనవంతులుగా చేస్తున్నమే తప్ప మన పిల్లలు ఉన్నత స్థానంలోకి రావడం అలాంటి పాఠశాలలో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేలక్ష్మయ్య,ఉపాధ్యాయులు శరత్ కుమార్,పృథ్వీ మాత, అంగన్వాడి టీచర్లు ప్రమీల, శోభ, విఓ అనిత, ఆశ వర్కర్లు మాధవి పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



**మక్తల్ రూరల్, జూన్ 08 ప్రభాతవార్త:** సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన ఆయన మరణం ఆవేదనకు గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వ సనీయత, విలువలు జోడించిన వ్యక్తి రామోజీరావు, జర్నలిజం, సినిమా, వినోద రంగానికి ఆయన అందించిన సేవలు చెరగని ముద్ర వేశాయన్నారు. ఈ తీరనిదు:ఖ సమయంలో రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఢిల్లీ బయల్దేరిన బిజెపి నాయకులు



**మక్తల్ రూరల్, జూన్ 08 ప్రభాతవార్త:** మక్తల్ నుండి బిజెపి శ్రేణులు ఢిల్లీలో జరగబోయే భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఆ కార్యక్రమానికి భారత ఎత్తున పాల్గొనడానికి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణమ్మ గెలుపుతో బిజెపి నాయకులలో నూతన ఉత్సాహాన్ని ఇస్తుంది. బిజెపి మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి, దేవరింటి నర్సింహారెడ్డి జి. బలరాంరెడ్డి, బాల్చేడ్ మల్లికార్జున్, బి. రాజశేఖర్‌రెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

## అమెరికాలో ఎన్ఆర్ఐల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**దేవరకద్ర,జూన్ 08 ప్రభాతవార్త:** అమెరికాలో శనివారం జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలో ఐటీ శాఖమంత్రి శ్రీధర్‌బాబుతో కలసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమమంలో ఎమ్మెల్యేలు అనురూద్‌రెడ్డి,కూచుకుళ్ళ రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు సంకిరెడ్డిపల్లి అమర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కాటమోని సుక్కమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని శనివారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ.రషీద్, శ్రీను, రామస్వామి, శ్రీశైలం, చంద్రశేఖర్, శివ, రాజేష్, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మృగశిర కార్తీ..



చెరువులో చేపలు పడుతున్న దృశ్యం



చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

**వెల్దండ, జూన్ 08 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మృగశిర కార్తేని పురస్కరించుకొని ప్రజలు వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని తమ ఇష్ట దైవేతలకు మొక్కులు చెల్లించుకున్నారు. మృగశిర కార్తేని పురస్కరించుకొని చేపలు తినాలనే అనవాయితీ ఉండటంతో బొల్లంపల్లి పెద్ద చెరువులో చేపలు కొనుగోలు చేయడానికి ప్రజలు ఎత్తున ఆసక్తి కనబర్చారు.మృగశిర కార్తీ ప్రారంభం కావడంతో రైతులు తమ పంట పొలాలను చదును చేసుకొని దుక్కి దున్ని విత్తనాలకు సిద్దం చేశారు. మృగశిర కార్తీతోనే పంటలకు ఆరంభమవుతుంది.

## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**గద్వాల ప్రతినిధి జూన్8 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయం భూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో సాల్గొని స్వామి వారికి మొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయంలో వాల్మీకి పూజారులు, అర్చకులు స్వామి వారికి ఉదయం అభిషేకాలు, అలంకార సేవ, నివేదన, మంగళ హారతులు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పటార్వి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రా రెడ్డి, దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర రావు, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం.. పొంగిన వాగులు వంకలు

**అలంపూర్ జూన్ 8 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్, ఉండవెల్లి, మండలాల్లో ఆయా గ్రామాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. అలంపూర్‌నుంచి బైరాన్‌పల్లి వెళ్లేదారిలో ఉన్నపెద్దవాగు పొంగిపొర్లు తున్నాయి. ఆ వాగు బ్రిడ్జి కింద చెత్త పేరుకుపోవడంతో నీళ్ల వెళ్లే దారి లేక బ్రిడ్జిపైకిచేరడంతోరాకపోకలకు ప్రయాణికులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## గడ్డం శ్రీనివాసులుకు మున్సిపల్ చైర్మన్,ఇతర నేతల అభినందన





**భూత్పూర్,జూన్ 8,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గోవార్డుకు చెందిన గడ్డం శ్రీనివాసులు స్వయం ఉపాధి కింద భూత్పూర్ పట్టణ కేంద్రంలో హార్డ్‌వేర్,స్పేర్‌పార్ట్స్,పెయింట్ షాపును ఏర్పాటు చేశారు.షాపును ప్రారంభించిన గడ్డం శ్రీనివాసులును శనివారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు టి మురళి ధర్‌గౌడ్,మేకల సత్యనారాయణ,సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం ప్రేమ్‌కుమార్,సత్తూర్ సురేష్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం యాదయ్యలు అభినందించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,బోరింగ్ నర్సిహులు, హరియా నాయక్,హస్నాపూర్ కొండయ్య,బజార్ పరుశురాం,మేతరి రాము,భజన మండలి సభ్యులు సత్తూర్ కృష్ణయ్య గౌడ్,చీపుర్ల సాయిలు గడ్డం యాదయ్య నూతనంగాఆరంభించిన షాపును సందర్శించి యాదయ్యను అభినందించారు.

## శుభకార్యానికి హాజరైన నాయకులు

**దేవరకద్ర,జూన్ 08 ప్రభాతవార్త:** కౌకుంట్లలో శనివారం జరిగిన చంద్రశేఖర్ కూతురు జాష్ణవి జన్మదిన వేడుకలకు గ్రామ నాయకులు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, బాలస్వామి,కోట్లరవి,అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మండలంలో చురుకుగా బడిబాట

**భూత్పూర్,జూన్ 8,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ సూచనతో భూత్పూర్ మండలంలో గత మూడు రోజులుగా బడిబాట కార్యక్రమం చురుకుగా సాగుతోంది.బడి బయట ఉన్న బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించడమే బడిబాట ప్రధాన లక్ష్యమని మండల విద్యాధికారినాగయ్య తెలిపారు.మండలం లోనిఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నేతృత్వంలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లల్ని గుర్తించి వారిని బడిలో చేర్చేందుకు తమ వంతు కృషిచేస్తున్నారని నాగయ్య తెలిపారు.ఇప్పటికేమండలంలోని తాటిపర్తి, తాటి కొండ,వెల్కిచర్ల, మొల్గర,గోపన్నపల్లి,పోతులమడుగు తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం విజయవంతంగా సాగు తోందని చెప్పారు.బడిబాటలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో పాటు క్లస్టర్ సీఆర్‌పీలు, ఎమ్మార్పీలు పాల్గొంటున్నారని ఎంఈఓ నాగయ్య తెలిపారు.



# 2వ జాతీయ లోక్ అదాలత్‌లో 17387 కేసుల పరిష్కారం

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 08 ప్రభాతవార్త:** కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి లోక్ అదాలత్ సరైన వేధిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లా జడ్జీ ప్రారంభించి పలు కేసులను కక్షిదారుల సమక్షంలో అప్పటికప్పుడే రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకొని విలువైన డబ్బు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలే వ్యక్తి కష్ట, సుఖాలను నిర్ణయిస్తామన్నారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసులకు అప్పీలు ఉండదని పేర్కొన్నారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కరించుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కోర్టుతో పాటు కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట పట్టణాల్లోని కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాల త్ ద్వారా 17387 కేసులు, వివిధ బ్యాంక్ కేసుల్లో రాజీ కుదరగా, దాదాపు రూ.35 లక్షల 3183 సెటిల్‌మెంట్ అయినట్లు జడ్జీ తెలిపారు. కార్యక్ర మంలో సీనియర్ సివిల్ జడ్జీ సబిత, జూనియర్ సివిల్ జడ్జీ మౌనిక, మరో జూనియర్ సివిల్ జడ్జీ కే.మమతరెడ్డి, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్‌రెడ్డి, ఇతర న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

# పూరి సురేష్ శెట్టి సేవలు ప్రశంసనీయం



పూరి సురేష్ శెట్టిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**ఆత్మకూర్ జూన్8 ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న పూరి సురేష్ శెట్టి సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని ఆయన చేసిన సేవలు సమాజానికి ఎంతో తోడ్పడుతూ నందిస్తున్నాయని ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం నాయకులు నర్సింహ్మయ్య శెట్టి నాగరాజు తదితరులు కొనియాడారు. శనివారం రోజు పూరి సురేష్ శెట్టి ఆత్మకూరు పట్టణానికి రావడంతో ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కరోనా సమయంలో ప్రాణాలను తెగించి కరోనా రోగులకు అన్నిరకాల వసతులు కల్పించడమే కాకుండా నిత్యాన్నదానం చేసి ప్రజల మన్ననలు పొందారని వారు పేర్కొన్నారు. పూరి సురేష్ శెట్టి చేస్తున్న సేవలను గుర్తించి తమిళనాడులోని కల్చరల్ యూని వర్సిటీ వారు ప్రత్యేక డాక్టరేట్‌తో సత్కరించినట్లుగా ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో పూరి సురేశ్ శెట్టి సేవలకు ప్రతిరూపంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించినట్లుగా వారు వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీధర్, లక్ష్మీనారాయణ శెట్టి తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని బ్రష్టు పట్టించారు

### అఖిల ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



పాలిటెక్నిక్ కళాశాలలో చెరువుల నిలిచిపోయిన నీళ్లు

**వనపర్తి ప్రతినిధి జూన్ 8 ప్రభాతవార్త:** వనపర్తి జిలల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం చిన్న చిత్తడి వానకే నీరు నిలిచి వాకింగ్ చేయడానికి వీలు లేకుండా తయారైంది. ఇంతకుముందు భారీ వర్షాలు వచ్చినా కూడా ఒక్క చినుకు కూడా నిలువ లేదు కానీ ఒక అక్రమార్కుడు మట్టి దందా చేస్తూ రోడ్డు ఎర్త్ వర్క్ ను కాంట్రాక్టర్‌కు కాకుండా తానే చేసి లక్షల్లో డబ్బులు బిల్ చేసుకున్నాడు. దానితో కాంట్రాక్టర్ రోడ్డు వేసినా ఫలితం లేకుండా పోయింది దీనికి బాధ్యత అధికారులు వహించాలని అక్కడ నిలిచిన నీరు నిలవడానికి అవినీతి కారణమని ఐక్యవేదిక పేర్కొంటుంది. కనుక జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని త్వరగా కాపాడండి అవసరం లేకున్నా చెట్లు కొట్టి రోడును పైకి లేపిన ఒక అక్రమార్కుడు మట్టి దందా కోసం, కమిషన్ల కోసం రోడ్డును పైకి లేపి గ్రౌండ్ ను పాడు లేపిన ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు రోడ్డు ఎర్త్ వర్క్ చేసిన ప్రజాప్రతినిధి అవినీతీ ఈ రోజు నీరు నిలవడానికి ప్రధాన కారణం ఆ ప్రజాప్రతినిధి అవినీతీ డబ్బులతోనే తన స్థాయి పెంచుకున్నాడు అని అనుకుంటున్నారు. అలాగే 8 నెలల క్రితం భవనానికి 22 కోట్ల నిధులు వచ్చినా పనులు కాకపోవడంతో భవనానికి ప్రమాదం ఏర్పడుతుందని వెంటనే టెండర్లు వేసి పనులు ప్రారంభించి భవనాన్ని కాపాడాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.



## ఆల్ ది బెస్ట్..

(మొదటి పేజీ తరువాయి)

### అభ్యర్థులకు సూచనలు..

- గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయ 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు పరీక్ష జరుగుతుంది.
- 15,199 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హాల్ టికెట్‌ను హెచ్‌టిటిపి://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌పిఎస్‌సి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- హాల్ టికెట్‌ను ఎ4 పేపర్‌లో ప్రింట్ తీసుకోవాలి
- హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్టు సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలి.
- అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్‌తో పాటుగా ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి, బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలి.
- ఒకవేళ హాల్ టికెట్‌లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను, అండర్ టేకింగ్ ఫామ్ (టిజి పీఎస్‌ఎసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) పాటుగా తీసుకురావాలి.
- అట్టి ఫోటోలు, అండర్ టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారు. లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని తెలిపారు. - అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్లేముందు అభ్యర్థి ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలి.
- బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్‌ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుంచి బయటకు అనుమతించబడరు.
- అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వకపోతే వారి ఓఎంఆర్ ఆన్సర్‌షీట్ మూల్యాంకనం చేయబడదు.
- చేతులకు మెహందీ, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చు.
- పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదు. కేవలం చెప్పులు మాత్రమే ధరించాలి.
- పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 9 గం.ల నుండి 10 గం.ల వరకు అనుమతి ఉంటుంది.
- ఉదయం 10 గం.ల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాలులోనికి అనుమతించబడరు.
- పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉదయం 10. గం.లకు మూసివేస్తారు.
- అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రంలో ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలి
- పరీక్ష కేంద్రంలోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే తాగునీటి సౌకర్యం కల్పిస్తారు.
- పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, హ్యాండ్‌బ్యాగులు, బ్లూటూత్ డివైస్‌లు, పెన్‌డ్రైవ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు,తెల్ల కాగితాలు అనుమతింబడవు.
- పరీక్ష కేంద్రం వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్‌రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పించలేదు. కాబట్టి అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.
- పరీక్ష రాసే అభ్యర్థుల సౌలభ్య కోసం సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుంది.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి, జూన్ 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును శనివారం ఎర్రవెల్లి లోని ఫాంహౌస్‌లో కల్వకుర్తి నియోజకవర్గ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉప్పల వెంకటేష్‌తో కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి, బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని, ప్రతిపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కేసీఆర్ ఉప్పల వెంకటేష్‌కు సూచించారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావును కలిసిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి, జూన్ 08 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీపీ రామచంద్ర రావును శనివారం ఆయన నివాసంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. పలు రాజకీయ అంశాలవిషయాలపై రామచంద్రరావుతో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి చర్చించారు. ఆయన వెంట సురభి వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 3,559 కేసుల పరిష్కారం

### లోక్ అదాలత్ చైర్మన్ జిల్లా న్యాయమూర్తి కే. కుశ



**గద్వాల ప్రతినిధి జూన్ 8 ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు ఆదేశానుసారం శనివారం గద్వాల కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ దాలల్లో మొత్తం 3559 కేసులు పరిష్కారమైనట్లు లోక్ అదాలత్ చైర్మన్, జిల్లా న్యాయ మూర్తి కే.కుష తెలిపారు. వీటిలో 3018 క్రిమినల్ , 13 సివిల్ కేసులు, 23 సైబర్ క్రైమ్ కేసులు, ఎక్సైజ్ కేసులు 2, లిటిగేషన్ కేసులు,3 ప్రిలిటిగేషన్ కేసులు, విద్యుత్ పిఎల్సీ 500, బీటిలో రూ. 7లక్షల 56 వేల 500 ఫైన్ ద్వారా వసూలు చేసినట్లు అయన తెలిపారు. ఇరువర్గాల వారిని ఆయన తెలిపారు. రాజీ కుదిర్చి పరష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ప్రిసిసపల్ సీనియర్ జడ్జి గంట కవితాదేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉదయ్ నాయక్, అడిషనల్ పీపీ బ్యాంక్ అధికారులు, త్రిపాఠి, ఎస్ఐలు, కోర్టు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు స్కూల్ దుస్తుల పంపిణీ

**బిజినేపల్లి, జూన్ 08 ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన స్కూల్ డ్రెస్సులను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కుట్టి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు డిపిఎం అరుణాదేవి తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరాక్రాంతి సమాఖ్య భవనంలో మహిళ శక్తి కుట్టు కేంద్రం సభ్యులు శుక్రవారం కుట్టడం పూర్తయిన స్కూల్ డ్రెసులను అందజేసినట్లు తెలిపారు. ముందుగా వెల్గొండ, మంగనూరు, గౌరారం, శ్రీవాణి విద్యాలయం, వట్టెం, రూపుల తండా, వైఎస్ కాలనీ, గౌరారం ఉర్దూ మీడియం పాఠశాలల్లోని 524 మంది విద్యార్థులకు అవసరమైన దుస్తులను అందజేసినట్లు ఆమె తెలిపారు.309 బాలకల, 215 బాలురకు సరిపడా స్కూల్ డ్రెస్సులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆమె వెంట ఏపీఎం రజిత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## నేడే గ్రూప్-1 పరీక్ష

### పరీక్షకు ఏర్పాట్లు సిద్ధం చేసిన నిర్వాహకులు



గోవర్ధన్‌రెడ్డిడిగ్రీ కళాశాలలో ఇన్విజిలేటర్లకు సూచనలు చేస్తున్న పరీక్ష నిర్వాహకులు

**తెల్కపల్లి, జూన్ 08 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు సెంటర్ల నిర్వాహకులు శనివారం తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్‌లో 288 మంది, గోవర్ధన్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో 312 మంది మొత్తం 2 సెంటర్లలో 600ల మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వారు తెలిపారు. ఈ రెండు సెంటర్లలోని ఇన్విజిలేటర్లకు సమావేశం నిర్వహించి తగు సూచనలు చేసినట్లు వారు తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సెంటర్ల నిర్వాహకులు తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గం.లకు పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్‌లు, నిర్వాహకులు తిరుపతయ్య, వి. రాజమహేందర్‌రెడ్డి,ఎం. ప్రకాష్‌రెడ్డి, ఎస్. సందీప్‌కుమార్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## తెలుగు జర్నలిజాన్ని మలుపు తిప్పిన దార్శనీకుడు

### జడ్చర్లలో రామోజీరావుకు ఘన నివాళి అర్పించిన జర్నలిస్టులు



**జడ్చర్ల, జూన్ 08 ప్రభాతవార్త:** ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రామోజీరావు అసామాన్య విజయాలు సాధించి, తెలుగు జర్నలిజాన్ని ఓ మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని పలువురు జర్నలిస్టులు కొనియాడారు. జడ్చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రామోజీరావు చిత్రపటానికి జర్నలిస్టులు నివాళులర్పించారు. ఆయన మరణం తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఈనాడు పత్రిక, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా ప్రపంచానికి తెలుగు వారి ఘనతను చాటాడని గుర్తు చేశారు. యావత్ ప్రపంచానికి తెలుగు శక్తిని చాటిచెప్పిన రామోజీరావు చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు జడ్చర్ల ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు బాద్మిరవిశంకర్, మొయిజ్,కృష్ణ, శేఖర్,నరేందర్‌గౌడ్,డేవిడ్, వేణు, జమీర్, నరసింహారెడ్డి, సతీష్‌రెడ్డి, ముస్తఫా, అబ్దుల్లా, రాఘవేందర్, జి. నరేందర్ పాల్గొన్నారు.



**ఇటిక్యాల,జూన్ 08 ప్రభాతవార్త :** అక్షర యోధుడు మీడియా సంస్థలలో మకుటం లేని మహారాజు రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ అలుపెరగని పోరాట యోధుడు ఆదర్శమూర్తి, దార్శనికుడు స్ఫూర్తి ప్రదాత ఈనాడు గ్రూపు సంస్థలలో ఎందరికో ఉపాధి కల్పించిన ఆదర్శ మూర్తి ఈనాడు పాఠకులలోని గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న చెరుకూరి రామోజీరావు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మా వెంకటన్న, అంజి, బీచుపల్లి రవి జయరాం, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## సినీ, మిడియూ రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి జూన్ 8 ప్రభాతవార్త:** సినిమా రంగంలో, మిడియా రంగంలో అనూహ్యమైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజా క్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోదుడు రామోజీ రావు మరణం మీడియా, అటు సిని రంగానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్‌ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు. తెలుగుభాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగు లోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు, ఉషా కిరణ్ మూవీస్‌ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటినీ ఏర్పాటుచేసి తెలుగు చలనచిత్రం రంగంలో చెరిగిపోని ముద్ర వేశారు మన రామోజీరావు 1000 పదాల కన్నా, ఒక్క దృశ్యం మిన్న అని భావించిన ఆయన 1995 లో ఈటీవీని ప్రారంభించి 2003 లో ఈటీవీ 24 గంటలవార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రామోజిరావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## సింగిల్ విండో నందు సోనా, ఆర్‌ఎన్‌ఆర్ వరి విత్తనాల అమ్మకం

**అయిజ జూన్ 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ వారు సరఫరా చేస్తున్న ఆర్‌ఎన్‌ఆర్, సోనా మసూరి వరి విత్తనాలు స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని పిఎసిఎస్ అద్యక్షుడు పోతుల మధుసుదన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 కేజీల ఆర్‌ఎన్‌ఆర్ వడ్ల పాకెట్ రూ. 1094/ 25 కేజీలసోనా మసూరి వరి ప్యాకెట్ రూ.1083/- ధరతో విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వడ్ల ప్యాకెట్లు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీతో సంప్రదించాలని ఆయనకోరారు.వరి ప్యాకెట్ కొన్న రైతులు మా కార్యాలయం ఇచ్చే రసీదు, వరి బస్తాకు ఉండే గ్యారెంటీ కార్డును భద్రంగా తీసి పెట్టుకోవాలని , వరి విత్తనాలు మొలకెత్తడంతో తేడావచ్చిన పక్షంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థను సంప్రదించే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**కోయిల్‌కొండ, జూన్ 08 ప్రభాత వార్త :** వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న విజయం పట్ల జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. రామునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కోయిల్‌కొండలో శనివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతినిత్యం ప్రజల మధ్యఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన తీర్మార్ మల్లన్నను పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఎవరెన్ని అవాంతరాలు సృష్టించిన, అక్రమ కేసులు బనాయించిన అధైర్యపడకుండా ముందుకు సాగి నేడుఎమ్మెల్సీగా విజయం సాధించడం సభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.రవిందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గార్లపాడు మల్లికార్జున్‌గౌడ్, దమ్మాయపల్లి వెంకటేష్, మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, ధోనీ తదితరులు పాల్గొన్నారు.

